మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :260 ఎడిటర్: గొడిశాల సోమయ్య మంగళవారం 18-02-2025 పేజీలు :4 వెల : 2రూ


## ఏసీ అనేది జబ్బేమో..

### ఐఏఎస్‌లకు సీఎం రేవంత్ స్వీట్ వార్నింగ్



తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ఐఏఎస్, ఐపీఎస్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. ఏసీ గదుల్లో కూర్చొని పని చేయకుండా, పైరవీలతో సమయం గడుపుతున్న అధికారులను ఉద్దేశించి ఆయన చేసిన విమర్శలు సంచలనంగా మారాయి. ఇప్పటికే అధికారులు ఏసీ గదుల నుంచి బయటకు రావడం లేదు. ఫీల్డ్ విజిట్‌లు చేయాలని పదే పదే చెప్పినా పట్టించుకోవడం లేదు. ఇలా ఉంటే ప్రజలకు సేవ ఎలా చేస్తారు? అంటూ సీఎం రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు. ఏసీ అనేది జబ్బేమో! అని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఇకపై కంఫర్ట్ జోన్లలో ఉండే అధికారులకు కాకుండా, పనితీరు ఆధారంగా పోస్టింగ్‌లు ఇవ్వాలని సీఎం నిర్ణయించారు.ముఖ్యంగా, రెగ్యులర్ రిక్రూటీలకు కాకుండా పనిచేసే వారికి మాత్రమే ప్రాధాన్యత ఉంటుందని స్పష్టంగా చెప్పారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత అధికారుల బదిలీల్లో భారీ మార్పులు ఉండనున్నాయి. పనితీరు తక్కువగా ఉన్నా, ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తున్న అధికారులను తప్పించే దిశగా సీఎం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. గతంలో కలెక్టర్ల సమావేశంలో ఫీల్డ్ విజిట్‌లు చేయాలని సీఎం స్పష్టంగా ఆదేశాలు ఇచ్చారు. కానీ, యాదాద్రి భువనగిరి కలెక్టర్ హనుమంతరావు తప్ప మిగతావారు ఎవరూ విజిట్‌లు చేయకపోవడంతో సీఎం ఆగ్రహానికి గురయ్యారు. విజిట్ చేయని కలెక్టర్లపై చర్యలు తీసుకునే ఆలోచనలో ఉన్నారు. పోలీసు అధికారులపై కూడా సీఎం ఫోకస్ పెట్టారు. ఇసుక దందాలు, పేకాట నిర్వాహణ వంటి అవినీతి పనుల్లో భాగమవుతున్న అధికారులను తొలగించేందుకు కఠిన నిర్ణయాలు తీసుకోనున్నారు. ఇక సీఎం వ్యాఖ్యలు ఇప్పుడు ఐఏఎస్, ఐపీఎస్ సర్కిళ్లలో చర్చనీయాంశంగా మారాయి. ముఖ్యంగా పనిచేసే వారికి మాత్రమే గుర్తింపు ఉంటుందని సంకేతాలు అందడంతో అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ మార్పులు ప్రభుత్వంలో పారదర్శక పాలన తీసుకురావడానికి సీఎం చేస్తున్న ప్రయత్నాలుగా భావిస్తున్నారు. పనితీరు, ఫీల్డ్ విజిట్‌లకు ప్రాధాన్యత ఇస్తూ తెలంగాణలో కొత్త పంథా సృష్టించాలనే సీఎం సంకల్పంతో ఉన్నారు. మరి ఈ మార్పులు ఎంతవరకు అమలు అవుతాయో వేచి చూడాలి!

## దేశ రాజధాని ఢిల్లీలో భూకంపం! భయంతో పరుగులు తీసిన ప్రజలు





దేశ రాజధాని ఢిల్లీలో ఈ రోజు తెల్లవారుజామున భూకంపం సంభవించింది. ఉదయం 5.30 గంటల ప్రాంతంలో భూప్రకంపనలు వచ్చాయి. భూకంప తీవ్రత 4.0గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ తెలిపింది. ఒక్కసారిగా ఇళ్ల కంపించడంతో పెద్ద సంఖ్యలో ప్రజలు తమ ఇళ్ల నుండి బయటకు పరుగులు తీశారు. నిద్రలోంచి ఉలిక్కిపడి లేచి.. రోడ్లపైకి వెళ్లిపోయారు. అయితే ఈ భూకంపం 5 కిలోమీటర్ల లోతులో సంభవించింది. ఢిల్లీ సమీపంలోనే భూకంప కేంద్రాన్ని గుర్తించారు. ప్రస్తుతానికి, ఈ భూకంపం వల్ల ఎటువంటి నష్టం అయితే జరగలేదు. అయినా భూ ప్రకంపనలు తీవ్రంగా కనిపించడంతో ఢిల్లీ పోలీసులు అత్యవసర హెల్ప్‌లైన్ 112ను ఏర్పాటు చేశారు. ఈ విషయాన్ని సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. భూకంపం నేపథ్యంలో ఎవరికి ఎలాంటి సాయం కావాలన్నా హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని కోరారు. జనవరి 23న, చైనాలోని జిన్జియాంగ్ ప్రాంతంలో 80 కిలోమీటర్ల లోతులో 7.2 తీవ్రతతో భూకంపం సంభవించిన తరువాత ఢిల్లీ-ఎన్‌సిఆర్‌లో శక్తివంతమైన ప్రకంపనలు సంభవించాయి. అంతకుముందు, జనవరి 11న, ఆఫ్ఘనిస్తాన్‌లో 6.1 తీవ్రతతో కూడిన భూకంపం కారణంగా ఢిల్లీ, ఎన్‌సిఆర్‌లలో తేలికపాటి ప్రకంపనలు సంభవించాయి. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ భూకంప జోనేషన్ మ్యాప్ ప్రకారం, ఢిల్లీ భూకంప జోన్ 4 పరిధిలోకి వస్తుంది, దీని వలన భూకంపాలకు ఎక్కువ అవకాశం ఉంది.

## ఇది తెలిస్తే ఎగిరి గంతేస్తారు..



రాష్ట్రమంతటా కొత్త రేషన్ కార్డుల జారీకి వెంటనే ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన అర్జీలు, కులగణనతో పాటు గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తులు, మీ-సేవా కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తులన్నింటినీ పరిశీలించే ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలన్నారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాల్సిందేనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే పలుమార్లు దరఖాస్తులకు అవకాశమిచ్చినప్పటికీ, మీ సేవా కేంద్రాల వద్ద రేషన్ కార్డులకు ఎందుకు రద్దీ ఉంటోందని సీఎం ఆరా తీశారు. దరఖాస్తు చేసిన కుటుంబాలే మళ్లీ మళ్లీ చేస్తున్నాయని, అందుకే రద్దీ ఉంటోందని అధికారులు వివరణ ఇచ్చారు.వెంటనే కార్డులు జారీ చేస్తే ఈ పరిస్థితి తలెత్తేది కాదని, ఆలస్యం చేయకుండా వెంటనే కొత్త కార్డులు జారీ చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. ఇప్పటికే కార్డుల కోసం దరఖాస్తు చేసిన కుటుంబాలు మళ్లీ మళ్లీ దరఖాస్తులు చేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ట్రంలో పలు జిల్లాల్లో ఎన్నికల కోడ్ అమల్లో ఉందని, ఎన్నికల కోడ్ అమలులో లేని జిల్లాల్లో ముందుగా కార్డులను జారీ చేయాలని చెప్పారు. కోడ్? ముగిసిన తర్వాత అన్ని జిల్లాల్లో కొత్త కార్డులు ఇవ్వాలని సూచించారు. కొత్త కార్డులకు సంబంధించి పౌర సరఫరాల విభాగం తయారు చేసిన పలు డిజైన్లను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా పరిశీలించారు.

## భారత్‌కు ఖతార్‌అమీర్..



రెండు రోజుల పర్యటన నిమిత్తం సోమవారం సాయంత్రం భారతదేశానికి చేరుకున్న ఖతార్ అమీర్ షేక్ తమీమ్ బిన్ హమద్ అల్-థానీకి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సోమవారం విమానాశ్రయానికి వెళ్లి ఘన స్వాగతం పలికారు. మంగళవారం నాడు అమీర్ రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలవనున్నారు. అలాగే ప్రధాని మోడీతో చర్చలు జరపనున్నారు. ప్రధాని మోదీ ఆహ్వానం మేరకు ఆయన ఈ పర్యటనకు వస్తున్నారు. ఖతార్ అమీర్ భారతదేశానికి ఇది రెండవ అధికారిక పర్యటన. అధికారిక పర్యటన. ఆయన గతంలో 2015 మార్చిలో భారతదేశాన్ని సందర్శించారు.భారతదేశం, ఖతార్ మధ్య స్నేహం, నమ్మకం, పరస్పర గౌరవం లోతైన చారిత్రక సంబంధాలు ఉన్నాయి. ఇటీవలి సంవత్సరాలలో వాణిజ్యం, పెట్టుబడి, ఇంధనం, సాంకేతికత, సంస్కృతి, ప్రజల మధ్య సంబంధాలు వంటి రంగాలలతో సహా రెండు దేశాల మధ్య సంబంధాలు బలోపేతం అవుతున్నాయి. ఆయన పర్యటన పెరుగుతున్న భాగస్వామ్యానికి మరింత ఊపునిస్తుందని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. ఆయనతో పాటు మంత్రులు, సీనియర్ అధికారులు, వ్యాపార ప్రతినిధులతో సహా ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం వస్తుందని తెలిపింది. 2లో

## రాహుల్‌పై బండి సంజయ్ వ్యాఖ్యలు.. సీతక్క ఫైర్



హైదరాబాద్, ఫిబ్రవరి 17: లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యల పట్ల మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం 2లో

## సౌదీ జైల్ లో చిక్కుకున్న ఏడుగురు అభాగ్యులు

తెలంగాణ ట్రావెల్ ఏజెంట్ చేతిలో మోసపోయి సౌదీలో చిక్కుకుపోయిన హైదరాబాద్‌కు చెందిన ఏడుగురిని రక్షించే బాధ్యత ఇప్పుడు కేంద్ర ప్రభుత్వంపై పడింది. ప్రస్తుతం వారందరూ సఫర్ జైలు, జెడ్డా, సౌదీ అరేబియా-రెక్-రెగ్‌లో ఉన్నట్లు 2లో



## ప్రయాణికులకు మరో గుడ్ న్యూస్: ఆర్టీసీ ఎండీ



తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ).. ప్రయాణికులకు గుడ్ న్యూస్ చెప్పింది. తమ చెందిన బస్సులో ప్రయాణించే ప్రయాణికులకు టికెట్ ఛార్జీలో రాయితీ ఇస్తామని ప్రకటించింది. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా మహిళల కోసం మహాలక్ష్మీ పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుంది. దీని వల్ల ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణానికి మహిళలు మక్కువ చూపుతున్నారు. అదీకాక.. మహిళ ఉచిత ప్రయాణ పథకం వల్ల ప్రభుత్వానికి భారీగా నగదు వస్తుందంటూ సాక్షాత్తూ సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించారు.అదే విధంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణించే వారికి 10 శాతం రాయితీ ఇస్తామని టీజీఎస్ఆర్టీసీ వెల్లడించింది. అయితే ఇది అన్ని రూట్లలో కాదని.. బెంగళూరు-హైదరాబాద్ మార్గంలో మాత్రమేనని క్లియర్ కట్‌గా స్పష్టం చేసింది. 2లో

## అల్వాల్‌లో హృదయ విదారక ఘటన..

హైదరాబాద్: అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో హృదయ విదారక ఘటన జరిగింది. అప్పుడే పుట్టిన బిడ్డను ఆ కసాయి తల్లి రోడ్డుపై వదిలేసింది. అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని భూదేవినగర్ పోచమ్మ ఆలయం వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది. అప్పుడే పుట్టిన పసిగుడ్డును రక్తపు మరకలతోనే పేపర్లో చుట్టి రోడ్డుపై వదిలేసింది. అది గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారాన్ని అందించారు. వెంటనే ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు పసికందును హైదరాబాద్ నిలోఫర్ ఆసుపత్రికి తరలించారు. శిశువును రోడ్డుపై ఎవరు వదిలేసి వెళ్లారు అన్న అంశంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# భారత్‌కు ఖతార్ అమీర్..

విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ సోమవారం సాయంత్రం ఆయనను కలువనున్నారు. మంగళవారం ఉదయం ఖతార్ అమీర్‌కు రాష్ట్రపతి భవన్ ముందు ప్రాంగణంలో లాంఛనప్రాయ స్వాగతం లభిస్తుంది. ఆ తర్వాత హైదరాబాద్ హౌస్‌లో ప్రధాని మోదీతో ఆయన సమావేశం అవుతారు.

# ప్రయాణికులకు మరో గుడ్ న్యూస్: ఆర్టీసీ ఎండీ

బెంగళూరు మార్గంలో నడిచే అన్ని సర్వీసుల్లోనూ.. ఈ రాయితీని అమలు చేస్తున్నామని స్పష్టం చేసింది. ఈ రాయితీ వల్ల ఒక్కొక్క టికెట్‌పై రూ. 100 నుంచి రూ.160 వరకు ఆదా చేసుకోవచ్చని ప్రయాణికులకు ఆర్టీసీ అధికారులు స్పష్టం చేశారు. ఈ మార్గంలో టికెట్లు ముందస్తు రిజర్వేషన్ కోసం %ట్ప్రజూం: 7/స్త్రంతీ౩ఎబం.అఅ% వెబ్ సైట్‌ని సందర్శించాలని సూచించారు.

## మాజీ సిఎం కేసీఆర్ జన్మదిన సందర్భంగా హెల్మెట్ లు పంపిణీ చేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ముందు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేతుల మీదుగా బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు హెల్మెంట్ లు పంపిణీ చేసి భారీ ఎత్తున బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుండి హెల్మెట్ పెట్టుకొని బైక్ ర్యాలీ తీసి జై కేసీఆర్ అంటూ నినాదాలు చేశారు. బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# తుంగతుర్తి లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

## మాజీ జెడ్పి చైర్ పర్సన్ గుజ్జా దీపిక యుగంధర్ రావు



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఫిబ్రవరి 17:
తెలంగాణ రాష్ట్ర సాధకుడు, అపర భగీరథులు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట చంద్రశేఖర రావు ని తెలంగాణ ప్రజలు మళ్ళీ ముఖ్యమంత్రిగా కోరుకుంటున్నారని మాజీ జెడ్పి చైర్పర్సన్ గుజ్జాదీపిక యుగంధర్ రావు లు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనం ముందు కెసిఆర్ 71వ పుట్టినరోజు సందర్భంగా కేకు కట్ చేసి సంబరాలు నిర్వహించి అనంతరం ప్రైవేట్ దావకానా లో బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు.మాజీ చైర్ పర్సన్ ఇంటిలో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గడిచిన తొమ్మిది సంవత్సరాల కాలంలో బడుగు బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలుపరిచిన ఘనత కేసీఆర్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్ రావు,మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య,జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, గాజుల యాదగిరి, గుండగాని దుర్గయ్య, గొపగాని రమేష్ గౌడ్, శ్రీనివాస్, తడకమల్ల రవికుమార్, ఎస్టీ సెల్ జిల్లా నాయకులు భానోత్ విజయ్ కుమార్ నాయక్, ఎలెజర్, ఆంగోతూ నరేష్, చెరుకు పరమేష్, మల్యాల రాములు, గుడిపాటి వీరయ్య,ఉప్పుల నాగమల్లు యాదవ్,వివిధ గ్రామాల బీఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ లు యాకు నాయక్ ఎంపీటీసీ లు, గ్రామ అధ్యక్షులు, నాయకులు,కార్యకర్తలు ఇతరులు పాల్గొన్నారు.

# రాహుల్‌పై బండి సంజయ్ వ్యాఖ్యలు.. సీతక్క ఫైర్

వ్యక్తం చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టి జనాభా ప్రాతిపదికన సంక్షేమ ఫలాలు, రిజర్వేషన్లు కల్పించాలన్నదే రాహుల్ గాంధీ అభిమతమని స్పష్టం చేశారు. బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్ది న్యాయం చేయాలని రాహుల్ గాంధీ కులగణన కోసం డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా బీసీ కులగణన కోసం పట్టుబడుతున్నారన్నారు. కులగణన అంశాన్ని పక్కదారి పట్టించేందుకు రాహుల్ గాంధీని బీజేపీ నేతలు టార్గెట్ చేస్తున్నారని మండిపడ్డారు. త్యాగాల కుటుంబం నుంచి వచ్చిన రాహుల్ విజన్ ఉన్న నాయకుడని తెలిపారు. 30 సంవత్సరాలుగా ఎలాంటి మంత్రి పదవుల్లో లేకుండా దేశం కోసం పనిచేస్తున్నారని చెప్పుకొచ్చారు. అందుకే గ్రామ స్థాయి నుంచి ప్రధాని వరకు రాహుల్ గాంధీని టార్గెట్ చేస్తూ కించపరిచే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. విద్వేష, విధ్వంసమే బీజేపీ విధానమని వ్యాఖ్యలు చేశారు. ప్రేమ, శాంతి, సమానత్వం కోసం రాహుల్ గాంధీ పనిచేస్తున్నారని చెప్పారు.

# సౌదీ జైల్ లో చిక్కుకున్న ఏడుగురు అభాగ్యులు..


సమాచారం. హైదరాబాద్‌కు చెందిన దాదాపు పందొమ్మిది మంది వ్యక్తులను తెలంగాణ ట్రావెల్ ఏజెంట్ మహ్మద్ అక్బర్.. ఫుడ్ డెలివరీ పని నిమిత్తం సౌదీలోని జెడ్డాకు చెందిన ఖోలౌద్ అహ్మద్ అల్మొజీ అనే యజమానురాలికి అప్పగించాడు. వసతి, ద్విచక్ర వాహనంతో పాటు పెట్రోల్, రోజుకు ఎనిమిది గంటల డ్యూటీ చేయాలని చెప్పి నమ్మించారు. అంతేకాకుండా భోజన వసతి కూడా ఏర్పాటు చేయబడుతుందని హామీ ఇస్తూ ఏజెంట్ వారికి నచ్చజెప్పాడు. ఈ ఒప్పందం మేరకు.. మొత్తం పందొమ్మిది మంది గత ఏడాది అంటే 2024, జూలై 26న సౌదీ అరేబియాలోని జెడ్డాకు వెళ్లి డ్యూటీలో చేరారు. అక్కడికి వెళ్లిన దాదాపు 45 రోజుల వరకు వారికి ఎలాంటి పనులు అప్పగించలేదు. దీంతో ఆ సంస్థ యాజమాన్యం ఇచ్చిన గదుల్లోనే ఉండాలని చెప్పారు. అయితే.. దాదాపు 50 రోజుల తర్వాత ఉద్యోగం ఇవ్వబడగా.. మొదట్లో రెండు నుంచి ఐదు ఆర్డర్‌లు ఇచ్చేలా ఫుల్ డెలివరీ బాయ్స్‌గా పనిలో కుదిరారు. ఎక్కడైతే వారిని ఆపరేట్ చేయమని అడిగారో దానికి దాదాపు 30 కిలోమీటర్ల దూరంలో రోజుకు కనీసం 12 గంటలు పని చేయాలని ఆదేశించారు.

ఇంతవరకూ బాగానే ఉండగా, వీరికి మూడు నెలలుగా ఎలాంటి జీతం ఇవ్వకపోవడంతో సమస్య ఏర్పడింది. ఈ క్రమంలో %ు×ఔా% సైట్‌ను పరిశీలించగా అందులో వారి అగ్రిమెంట్ జీతం 400 %ూ=%గా ఉండడం చూసి అవాక్కయ్యారు. కానీ, వారి యజమాని ప్రతి ఆర్డర్‌కు 3.33 %ూ=% చెల్లిస్తామని చెప్పడంతో వారు మోసపోయినట్లు గ్రహించారు. అంతటితో ఆగకుండా భోజన వసతిని కూడా ఆపేసి సొంతంగా కొనుక్కుని తినాలని యజమానురాలు చెప్పడంతో దిక్కు తోచని స్థితి ఎదురైంది. వారి జీతాల నుంచి చలాన్ల పేరుతో డబ్బులు కట్ చేయడం, జీతాలు సరిగ్గా ఇవ్వకపోవడం లాంటి సమస్యలు మొదలయ్యాయి. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు మందులకు, ఆసుపత్రి బిల్లులకు తమ జేబులోంచే డబ్బులు పెట్టుకోవాలని యజమానురాలు ఒత్తిడి చేయడం మొదలుపెట్టింది. ఇలా ఎన్నో రకాలుగా యజమానురాలు నుంచి వారు నిరంతరం వేధింపులకు గురయ్యారు. ఇవన్నీ భరించలేక వెళ్లిపోతామని అడిగితే.. వారిని అక్కడి నుంచి పంపేందుకు 10,000 %ూ=% చెల్లించాలని, లేకపోతే పోలీసులకు అప్పగిస్తానని, 10 ఏళ్ల పాటు ఎక్కడికి వెళ్లే అవకాశం లేకుండా ప్రయాణ నిషేధం విధిస్తానని బెదిరించింది. దీంతో వారంతా దిక్కు తోచని పరిస్థితిలో లేబర్ కోర్టును ఆశ్రయించారు. అయితే ఈ కేసు విచారణలో ఆ యజమానురాలు తన నుంచే వీళ్లంతా 10,000 %ూ=% తీసుకున్నారని ఆరోపించింది. కూలీ కోసం మొత్తం వెళ్లిన పందొమ్మిది మందిలో ఒక వ్యక్తి ఈ ఒత్తిడి భరించలేక ఆసుపత్రిలో కూడా చేరాడు. మరో ముగ్గురు పారిపోయి సౌదీ అరేబియాలో ఎక్కడో పనులు చేసుకుంటున్నారు. దీంతో యజమానురాలు ఖోలౌద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిగిలిన ఏడుగురిని 2025, జనవరి 14న సౌదీ అరేబియా పోలీసులు మక్కాలో అరెస్టు జెడ్డాలోని సఫర్ జైలుకు తరలించారు. దీంతో జైలులో మగ్గుతున్న ఆ ఏడుగురి కుటుంబ సభ్యులు ప్రస్తుతం తీవ్ర ఆందోళన చెందుతూ తమ వారి కోసం ఎదురుచూస్తున్నారు. ఈ విషయంలో భారత ప్రభుత్వం ఎలాగైనా జోక్యం చేసుకుని సాయం చేయాలని కోరుతున్నారు. వీలైనంత త్వరగా వారిని స్వదేశానికి రప్పించమని వారి అభ్యర్థన మేరకు మజ్లిస్ బచావో తెహ్రీక్ పార్టీ చొరవ తీసుకుంది. సౌదీ అరేబియా జెడ్డాలోని భారత రాయబార కార్యాలయం, రియాద్ సౌదీ అరేబియా మరియు భారత కాన్సులేట్ జనరల్‌ను సంప్రదించాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసింది. తెలంగాణ ట్రావెల్ ఏజెంట్ చేతిలో మోసపోయి సౌదీలో చిక్కుకుపోయిన హైదరాబాద్‌కు చెందిన ఆ ఏడుగురిని రక్షించాలని కోరుతూ మజ్లిస్ బచావో తెహ్రీక్ కేంద్ర మంత్రి జైశంకర్‌కు లేఖ రాసింది. కేంద్ర ప్రభుత్వం సాయం చేస్తుందని, త్వరలోనే ఆ ఏడుగురు సురక్షితంగా వస్తారని వారి కుటుంబ సభ్యులు వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

## కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్ )దేవరుప్పుల మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర సాధకుడు రాష్ట్ర జాతిపిత రాష్ట్ర తొలి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ, రాష్ట్రం కోసం ప్రాణ త్యాగానికి సిద్ధపడి రాష్ట్రం సాధించారని తెలిపారు. ప్రాంత అభివృద్ధి అన్ని వర్గాలకు సమన్యాయం చేసిన ఘనత కేసిఆర్ కి దక్కుతుందని తెలిపారు . ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు తెలంగాణ ప్రజలు కన్న కలలు సహకారం కావాలంటే రాబోవు రోజుల్లో కేసీఆర్ మళ్ళీ అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు . భగవంతుడు ఆశీర్వాదంతో నిండు నూరేళ్లు చల్లగా ఆయురోగ్యాలతో ఉండాలని తెలిపారు. అలాగే కామారెడ్డి గూడెం ప్రధాన చౌరస్తాలో కెసిఆర్ జన్మదిన వేడుకలు సందర్భంగా




మొక్కలు నాటి చెట్లకు నీళ్లు పోసి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కు ఎల్లవేళలా గుర్తింపు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలోని, బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, జిల్లా టిఆర్ఎస్ పార్టీ నాయకులు పల్ల సుందర్ రాంరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, పిఏసిఎస్ డైరెక్టర్ కొత్త జలంధర్ రెడ్డి,మాజీ మండల అధ్యక్షుడు మల్లేష్, మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య, మండల యూత్ అధ్యక్షుడు బానోతు నవీన్ నాయక్, వంగ అర్జున్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల నాయకులు , కార్యకర్తలు, బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, తదితరులు, పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మాజీ జెడ్పిటిసి కడియం ఇందిరా పరమేశ్వర్



నాగారం, నమస్తే హైదరాబాద్ :(ఫిబ్రవరి 17)
నాగారం మండల పరిధిలోని శాంతినగర్ గ్రామంలో మాజీ గ్రామశాఖ అధ్యక్షులు షేక్ కమాల్ మాతృమూర్తి షేక్ హుస్సేన్ బి మరణించడంతో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ఆదేశానుసారం మాజీ జడ్పీటీసీ కడియం ఇందిరా పరమేశ్వర్ మృతురాలి భౌతిక కాయానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, నాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తొడుసు లింగయ్య,యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల ప్రతాప్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ వలి, మండల నాయకులు కన్నెబోయిన వెంకట బిక్షం,అనంతుల వెంకటయ్య, గ్రామశాఖ అధ్యక్షులు పొదిల లింగయ్య, పొదిల నరేష్,షేక్ అక్బర్ పాషా,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారత రాష్ట్ర సమితి అధినేత మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు..

## 25వ డివిజన్ లో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి





మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): భారత రాష్ట్ర సమితి అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి పుట్టినరోజు సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పార్టీ ఆఫీస్ దగ్గర మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ,25వ డివిజన్ పార్టీ కార్యాలయం మరియు 3వ డివిజన్ లో 25వ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.మాజీ కార్పొరేటర్ దొంతిరి మాట్లాడుతు కెసిఆర్ పదేళ్ల పాలన ఒక స్వర్ణయుగం

మీ ప్రతి పథకం దేశానికి ఆదర్శం అని రూపకల్పనలో వినూత్నం ఆచరణలో అద్వితీయం అమలులో విప్లవాత్మకం జాతి ప్రజలను జాగృతం చేసిన జననేత

దశాబ్దాల స్వరాష్ట్ర కలను సాకారం చేసిన జాతిపిత మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారికి మరొక సారి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అనంతరం బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, మహిళలు డివిజన్ నాయకులతో కలిసి మొక్కలు నాటారు...

ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్లు, పార్టీ ప్రధాన కార్యదర్శి, పార్టీ నాయకులు శ్రేణులు, కార్యకర్తలు, మహిళలు డివిజన్ అధ్యక్షకార్యదర్శులు పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## పీర్జాదిగూడలో ఘనంగా మహానేత కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు

మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): భారత రాష్ట్ర సమితి అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఘనంగా నిర్వహించారు. పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కార్యాలయం వద్ద నిర్వహించిన వేడుకలలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. నగర పరిధిలోని వివిధ డివిజన్లలో వృక్షార్చనలో భాగంగా మొక్కలు నాటడం, రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు,పెన్నులు పంపిణీ చేయడం మొదలైన కార్యక్రమాలు చేపట్టారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..అరవై ఏళ్ల స్వరాష్ట్ర కలను సాకారం చేసి, తొమ్మిదిన్నర ఏండ్ల పాలనలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపి, అభివృద్ధి, సంక్షేమాలకు చిరునామాగా నిలిచిన మహానేత కేసీఆర్ దీర్ఘాయుష్యంతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, మళ్లీ తెలంగాణ ముఖ్యమంత్రి అవ్వాలని కోరుకుంటున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, లేతాకుల మాదవి రఘుపతి రెడ్డి, మధుసూదన్ రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మనోరంజన్ రెడ్డి, జావీద్ ఖాన్, ప్రభాకర్ రెడ్డి, ఆంజనేయులు, బాలరాజు, కోనేటి వెంకట్, యాసరం శ్రీనివాస్, పింగళి జోగిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు, మహిళలు, యువత, అనుబంధ సంఘాలు,పార్టీ శ్రేణులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు





## సీసీ రోడ్లు , వరద నీటి కాలువ పనులకు ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణమే లక్ష్యంగా పనులు చేపడుతున్నట్లు పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ తెలిపారు.సోమవారం నియోజకరవర్గం మియాపూర్ డివిజన్ పరిధిలోని మంజీర రోడ్డు లో రూ. శ్రీల గార్డెన్, జయప్రకాష్ నారాయణ నగర్, టిఎన్ నగర్ కాలనీలలో రూ. 5 కోట్ల 60 లక్షల అంచనావ్యయం తో చేపట్టబోయే వరద నీటి కాలువ, సీసీ రోడ్ల నిర్మాణం పనులకు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపనలు చేశారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకుశక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు.నియోజవకర్గంలో యూజీడీ పనులను పూర్తి చేసిన కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్నారు. అభివృద్ధి పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గాంధీ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తవిటి ప్రశాంత్ కుమార్



మేడిపల్లి (నమస్తే హైదరాబాద్) :మేడ్చల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి జన్మదిన వేడుకలు తన నివాసంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఫిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ఒకటవ వార్డు కాంగ్రెస్ నాయకులు తవిటి ప్రశాంత్ కుమార్ ముదిరాజ్ సుధీర్ రెడ్డిని మర్యాద మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి జోడెడ్ల బండి జ్ఞాపికను బహుమతిగా అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ అమర్ సింగ్ మాజీ కార్పొరేటర్ యాసారం మహేష్ తదితరులు పాల్గొన్నారు

## పోచారంలో సుధీర్ రెడ్డి జన్మదిన వేడుకలు



పోచారం ఫిబ్రవరి 17 (నమస్తే హైదరాబాద్)
మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలో కొంతం శంకర్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో, సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సారాధ్యంలో అన్నోజిగూడ సంస్కృతి టౌన్షిప్ చౌరస్తా వద్ద ఘనంగా మాజీ శాసనసభ్యుడు మలిపెద్ది సుధీర్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు, అనంతరం మున్సిపల్ పరిశుద్ధ కార్మికులకు పండ్లు, బ్రెడ్లు పంచిపెట్టడం జరిగింది, అనంతరం ప్రతాప్ సింగారం సుధీర్ రెడ్డి నివాసంలో ఆయనను కలిసి పుస్తకాలు పెన్నులు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మాజీ శాసనసభ్యులు సుధీర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలకు సుధీర్ రెడ్డి చేసిన సేవలను కొనియాడుతూ ఆయనకు పదవి ఉన్నా లేకున్నా ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను తీర్చే నాయకుడని అన్నారు, ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆ దేవున్ని కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బద్దం వెంకటరెడ్డి, పోచారం మాజీ సర్పంచ్ గాంధారి లక్ష్మీనారాయణ, పాండు నాయక్, కృష్ణ నాయక్, గుగులోత్ విజయ నాయక్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సుభాష్ నాయక్

మేడిపల్లి (నమస్తే హైదరాబాద్ ): మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి జన్మదిన వేడుకలు తన నివాసంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ సుభాష్ నాయక్ సుధీర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ అమర్ సింగ్ ,మాజీ కార్పొరేటర్లు భీంరెడ్డి నవీన్ రెడ్డి , అనంత్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు పప్పుల అంజిరెడ్డి , పాశం బుచ్చియాదవ్ ,కార్యకర్తలు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

ఘట్కేసర్ ఫిబ్రవరి 14(నమస్తే హైదరాబాద్)మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండలం, పోచారం మున్సిపల్ పరిధిలో మంగళవారం (18.02.25) పోచారం ఏఈ ప్రదీప్ తెలిపిన ప్రకారం మధ్యాహ్నం1400 నుండి 1700 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, రేణుక ఎల్లమ్మ, మక్త విలేజ్, సాయి శ్రీ గార్డెన్, విఠలేశ్వర కాలనీ, కొర్రెముల గ్రామపంచాయతీ, వెంకటాపురం గ్రామపంచాయతీ, తెనుగుడం విలేజ్, 2 బి హెచ్ కె. విద్యుత్ అంతరాయం కి చింతిస్తూ, ప్రజలు సహకరించగలరు.

# నాగారం తుంగతుర్తి ప్రధాన రహదారిని కమ్మేసిన పొగ మంచు



నాగారం, నమస్తే హైదరాబాద్ :(ఫిబ్రవరి 17)
నాగారం తుంగతుర్తి ప్రధాన రహదారిని సోమవారం తెల్లవారు జామున పొగ మంచు కమ్మేసింది. ఎదురుగా వచ్చే వాహనం దగ్గరికి వచ్చేవరకు కనిపించక పోవడం గమనార్హం. రహదారిపై వెళ్లే ప్రయాణికులు దారి సరిగా కనపడకపోవడంతో ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఆదమరిస్తే ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయి. మండలంలోని గ్రామాలను సోమవారం తెల్లవారుజామున పొగమంచు కమ్మేసింది. వాహనదారులు ఉదయం లైట్స్?? వేసుకొని వాహనాలను నడిపారు. రైతులు, వ్యాపారులు పొగమంచుతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

# స్మశాన వాటిక స్థలాన్ని సాధించేవరకు మా పోరాటం ఆగదు..!

## హైడ్రా అధికారులను కలిసిన మహ్మద్ మజార్



మేడిపల్లి (నమస్తే హైదరాబాద్ ): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పర్వతాపూర్ సర్వే నెంబర్ 1, 10, 11 ప్రభుత్వ సీలింగ్ భూమీలో ఉన్న స్మశాన వాటిక స్థలం కబ్జాకు గురైందని సోమవారం హైడ్రా ఆఫీసులో హైడ్రా డిప్యూటీ కలెక్టర్ సుధా గారిని పి ఎం సి కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ మజార్ కలిశారు గతంలో హైడ్రా అధికారులు చేసిన సర్వే రిపోర్ట్ గురించి అడగడం జరిగిందనీ సర్వే రిపోర్ట్ వచ్చింది కొంచెం బిజీగా ఉన్నామని సర్వే రిపోర్ట్ చూసి కచ్చితంగా న్యాయం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని హైడ్రా అధికారులు ధికారులు చెప్పారని తెలిపారు ఈ స్మశాన వాటిక స్థలాన్ని సాధించేవరకు మా పోరాటం ఆగదని మహమ్మద్ మజార్ అన్నారు ఈ కార్యక్రమంలో మహమ్మద్ మజార్ ,నాలుగోవ డివిజన్ ఇంచార్జ్ యాసారం నగేష్, క్రిస్టియన్ గ్రేవియార్డ్ ప్రెసిడెంట్ బర్రె చార్లెస్ ,దానం , మొహమ్మద్ కరీం అఫ్జల్ టింకు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయంలో వసతి గృహాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అన్నారు. హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని ఇంద్రారెడ్డి ఆల్విన్ కాలనీలో గల శ్రీ శ్రీ శ్రీ కాశీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి దేవాలయం ,శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి, షిరిడి సాయి బాబా దేవాలయం ప్రాంగణములో అర్చకులకు ,సిబ్బంది కోసం నూతనంగా ఏర్పాటు చేసిన వసతి గృహం,అన్నదాన ప్రసాద వితరణ భవనాన్ని ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు.అదేవిధంగా ఈ రోజు వసతి గృహాలను



ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, లక్ష్మారెడ్డి, వెంకటేశ్వరరావు ఆలయ కమిటీ సభ్యులు క్రిష్ణారెడ్డి, యాదయ్య, వెంగల్ రెడ్డి,వెంకట్ రాంరెడ్డి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# కొమిరిశెట్టి సాయిబాబా ఆధ్వర్యంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు....



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : తెలంగాణ రాష్ట్ర సాధకుడు, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొమిరిశెట్టి సాయిబాబా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఖాజాగూడ స్పర్శ ఆసుపత్రిలో పేషంట్లకు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి పండ్లను పంపిణీ చేశారు. అనంతరం అంగన్ వాడి కేంద్రంలో చిన్నారులతో కలిసి సాయిబాబా కేక్ కట్ చేసిన కేసీఆర్ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. అనంతరం పిల్లలకు కేక్ తినిపించి అనంతరం పండ్లను పంపిణీ చేశారు. అనంతరం సాయిబాబా మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు కన్న కలలు సాకారం కావాలంటే రాబోవు రోజుల్లో కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో చెన్నం రాజు, దార్గుపల్లి నరేష్, సతీష్ ముదిరాజ్, జగదీశ్,డాక్టర్ సుదర్శన్, నారాయణ, రమేష్ గౌడ్,బిక్షపతి, యాదగిరి, నరేష్ సింగ్,మధు,పరమేష్,అలీం, ఖాదర్ ఖాన్, మక్ బూల్, బాలమణి,మాధవి,తాహెర్, బురాన్,సయ్యద్ అజీజ్, అబ్దుల్ అజిజ్ తదితరులు పాల్గొన్నారు.

# యూనియన్ రాష్ట్ర కమిటీ తీసుకున్న నిర్ణయాన్ని ధిక్కరిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవు

## టి యు డబ్ల్యూ జే 143 రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్కే దయాసాగర్

కూకట్పల్లి ( నమస్తే హైదరాబాద్): తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ 143 సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం నారాయణ సారథ్యంలో టి జెఎఫ్ ఉద్యమ సంఘంగా ,తదనంతరం టి యు డబ్ల్యూ జే గా రూపాంతరం చెంది క్రమ శిక్షణ గల సంఘం గా ముందుకు సాగుతున్న విషయం సభ్యులందరికీ తెలిసిందే. యూనియన్ కూకట్పల్లి కార్యవర్గం రద్దయిన నేపథ్యంలో నూతన కార్యవర్గం నియామక ప్రకటన తాజాగా రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ ,ప్రధాన కార్యదర్శి అస్కాని మారుతీ సాగర్ ల చేతులమీదుగా వెలువడింది. గత కమిటీ పనితీరు సరిగా లేనందున, ఇతర వ్యవహారాలను దృష్టిలో పెట్టుకొని పని చేసే బాధ్యులకు ఇక్కడ బాధ్యతలు అప్పగించాలని రాష్ట్ర కమిటీ గత కొంతకాలం క్రితమే నిర్ణయం తీసుకుంది. ఈ విషయం సభ్యులందరికీ తెలుసు .టీజేఎఫ్ ఆవిర్భావం నుంచి క్రియాశీలకంగా పనిచేస్తున్న సీనియర్ జర్నలిస్టులకు అవకాశం ఇస్తే బాగుంటుందని రాష్ట్ర కమిటీ ఒక నిర్ణయానికి వచ్చిన నేపథ్యంలో కమిటీ ప్రకట కూకట్పల్లి చెందిన యూనియన్ సీనియర్ నాయకులు రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకెళ్ళి వారికి బాధ్యతలు ఇప్పించడం జరిగింది. త్వరలో యూనియన్ మొదటి నుంచి పని చేస్తున్న క్రియాశీలక సభ్యులందరితో చర్చించి మిగతా పూర్తిస్థాయి కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాం. అయితే ఇక్కడి సంఘంలో సభ్యులుగా ఉన్న ఒకరిద్దరు ..సభ్యులు కానీ మరి కొందరిని తీసుకెళ్ళి రాష్ట్ర అధ్యక్షు లు కలిసి తప్పుడు సమాచారాన్ని పోస్ట్ చేయడం జరిగింది. ఇలాంటి చర్యలు యూనియన్ నియమావళికి విరుద్ధంగా, క్రమశిక్షణ రహితంగా ఇష్టానుసారంగా అనని మాటలను అన్నట్లు ప్రచారం చేసి మానసిక ఆనందం పొందుతున్న వారిని ఎట్టి పరిస్థితిలో ఉపేక్షించేది లేదని రాష్ట్ర కమిటీ తెలియజేస్తుంది. యూనియన్ అంతర్గత వ్యవహారాలను అంతర్గతంగా చర్చించుకోవాలి తప్ప బహిర్గత పర్చి క్రమశిక్షణ ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అంతేకాకుండా యూనియన్ నియమావళికి విరుద్ధంగా సోషల్ మీడియాలో సంఘ ప్రతిష్ట దెబ్బతీసే విధంగా పోస్టులు చేస్తూ నూతన కమిటీ రద్దయినట్లు ప్రకటన చేయటం ఆక్షే పనీయం. యూనియన్ తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉండని వారు యూనియన్ లో స్థానం



ఉండదనే విషయాన్ని తెలుసుకుంటే మంచిది.సంఘ నియమావళిని ఇదే రకంగా ఉల్లంఘించిన ఎడల వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకొని సభ్యత్వాన్ని రద్దు చేయడం జరుగుతుందననే విషయాన్ని వెల్లడిస్తూ, త్వరలోనే టీయూడబ్ల్యూజే సభ్యులుగా ఉన్న అందరం కలిసి పూర్తిస్థాయి కమిటీని నిర్మించుకుందామని ఈ ప్రాంతం నుంచి రాష్ట్ర బాధ్యులుగా కొనసాగుతున్న మేము వెల్లడిస్తున్నాము. ఈ ప్రకటన వెలువడిన తర్వాత సైతం ఎవరైనా సోషల్ మీడియా వేదిక ద్వారా తప్పుడు ప్రచారం చేస్తే తప్పనిసరిగా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# మద్యానికి డబ్బులు ఇవ్వలేదని ఎంత పని చేశావ్

మద్యానికి బానిసైన కొందరు.. తాగిన మైకంలో ఏం చేస్తున్నారో వారికి అర్థం అవ్వడం లేదు. తాగడానికి డబ్బులు కావాలి వాటి కోసం ఏమి చేయడానికి అయిన వెనుకడడం లేదు. అవసరమైతే ఎదుటివారి ప్రాణాలు తీయడానికి కూడా బరి తెగిస్తున్నారు. ఇలాంటి ఘటనే ఒకటి మెదక్ జిల్లాలో చోటు చేసుకుంది. తాగుడికి ఫుల్లుగా బానిసైన ఓ వ్యక్తి మద్యానికి డబ్బులు ఇవ్వడం లేదని.. కట్టుకున్న భార్యనే హతమార్చాడు.వివరాల్లోకి వెళ్తే.. మెదక్ జిల్లా తుప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని పోతురాజుపల్లిలో దారుణం చోటు చేసుకుంది. మద్యానికి డబ్బులు ఇవ్వలేదని కోపంతో భార్యను కర్రతో కొట్టి హతమార్చిన ఘటన స్థానికంగా జరిగింది. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఆదివాసి అశోక్ అతని భార్య శివకాలి ఇద్దరు కూలీ పనులు చేసుకుంటూ గత కొద్దిరోజులుగా ఇక్కడే జీవనం కొనసాగిస్తున్నారు. అతిగా మద్యానికి బానిసైన అశోక్ నిత్యం మద్యానికి డబ్బులు ఇవ్వాలని భార్యను వేధించేవాడు. ఎప్పటిలాగే నిన్న రాత్రి డబ్బులు విషయంలో భార్యాభర్తలకు గొడవ జరిగింది. ఇక మద్యం మత్తులో ఉన్న భర్త అశోక్, భార్యపై కట్టెతో తల, చేతులు కాళ్లపై ఇష్టం వచ్చిన రీతిలో దాడి చేయడంతో తీవ్ర రక్తస్రావం జరిగి అక్కడికక్కడే మృతి చెందింది. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న తుప్రాన్ సీఐ రంగాకృష్ణ సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..